సూర్య చిత్ర
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం సెప్టెంబర్ 19 2025
suryachitramagazine@gmail.com





# ఓ..ఓ దేవదా..
# 72 ఏండ్ల దేవదాసు

**దేవదాసు.. మరిచిపోలేని ఓ సినిమా.. తాగుబోతు కథ నడవదన్నారు.. చూడనే చూడరన్నారు. కానీ, సినిమా చరిత్రలో నిలిచిపోయేలా మార్చుకుని.. తనకంటూ ఓ పేజీని లిఖించుకుంది. ఛాలెంజ్ గా తీసుకుని ఏఎన్నార్ అద్భుతం సృష్టించారు. ఈ సినిమాకు 72 ఏళ్లు నిండాయి. అలనాటి బ్లాక్ బస్టర్ సూపర్ హిట్ సినిమాలలో దేవదాసు కూడా ఒకటి. భగ్నప్రేమికులకు దేవుడిగా మారిన దేవదాసు సినిమా 72 ఏళ్లు పూర్తి చేసకుంది. ఇప్పటికీ తెలుగు పరిశ్రమ గర్వంగా చెప్పుగోదగ్గ సినిమాగా దేవదాసు గుర్తు చేసుకుందాం.**

# ఓ..ఓ దేవదా.. 72 ఏండ్ల దేవదాసు

## దేవదాసుకు 72 ఏళ్లు

72 ఏళ్ల దేవదాసు కేవలం ఒక సినిమా మాత్రమే కాదు అది ఒక చరిత్ర. ఒక పెయిన్, ఓ చిన్న నవల ఆధారంగా తెరకెక్కి దేశవ్యాప్తంగా వెండితెరపై ప్రకంపనలు సృష్టించింది సినిమా. సుప్రసిద్ధ బెంగాలీ రచయిత శరత్ చంద్ర ఛటర్జీ రాసిన దేవదాస్ అనే నవల ఆధారంగా ఆదే పేరుతో తెరకెక్కింది దేవదాసు. ఆ నవలను తెలుగులోకి అనువదించి మరీ చక్రపాణి ఈ చిత్రాన్ని నిర్మించారు. వేదాంతం రాఘవయ్య దర్శకత్వానికి, అక్కినేని, సావిత్రిల నటనకు, ఘంటసాల గాత్రం.. దేవదాసు సినిమాను చరిత్రలో నిలిచిపోయేలా చేశాయి. లవ్ ఫెయిల్యూర్స్ ను ఇప్పటికీ దేవదాసు అయ్యావురా అంటారంటే.. అది ఈ సినిమా ప్రభావంతోనే. తాగుబోతులను కూడా దేవదాసు లిస్ట్ లో చేర్చే మహానుభావులకు దేవదాసు మనసు అర్థం అయితే, ఆసినిమా అర్థం అవుతుంది. 1953 లో విడుదలైన ఈ సినిమా ఇప్పటికే ప్రత్యేకమైనదే.

## దేవదాసు కథ విషయానికి వస్తే

దేవదాసు (అక్కినేని నాగేశ్వర రావు) రావులపల్లి జమీం దారు నారాయణరావు (యస్.వీ.రంగారావు) రెండో కొడుకు. నిరుపేద కుటుంబంలో జన్మించిన పార్వతి (సావిత్రి), దేవదాసులు చిన్ననాటి నుండి స్నేహితులు. పార్వతి దేవదాసు చిన్నతనం నుండే చాలా క్లోజ్ గా ఉండేవారు. పార్వతి తిట్టడం, దేవదాసు పార్వతిని దండించటం జరుగుతూ ఉంటుంది. చదువు పట్ల శ్రద్ధ చూపకుండా అల్లరి చిల్లరగా తిరిగే దేవదాసుని చూసి అన్న లాగా పాడైపోతాడని భయంతో, పై చదువుల కోసం జమీందారు అతనిని పట్నం పంపుతాడు. చదువు పూర్తి చేసిన దేవదాసు తిరిగి ఇంటికి వస్తాడు. యుక్తవయసుకి మళ్ళిన ఇరువురి మధ్య చనువుని చూసి సంతోషించిన పార్వతి తండ్రి పెళ్ళి గురించి మాట్లాడటానికి దేవదాసు ఇంటికి వెళతారు. ఆస్తి, కులం తక్కువ అని వారిని జమీందారు అవమానపరుస్తారు. తండ్రిని ఒప్పించడానికి దేవదాసు ప్రయత్నించినా.. తనని చంపి ఇష్టం వచ్చినట్టు చేసుకొనవచ్చునన్న బెదిరింపుకి దేవదాసు లొంగిపోతాడు. ఆ తర్వాతి రోజునే దేవదాసు పార్వతికి చెప్పకుండా పట్నం బయలుదేరి వెళ్ళిపోతాడు.



## భగ్నప్రేమికుడి కథ

జమీందారు వద్ద మాట పడ్డ పార్వతి తండ్రి అంతకన్నా మంచి సంబంధం తెచ్చు కోగలమని చెప్పి.. భార్యని పోగొట్టు కొని, పిల్లలు ఉన్న పెద్దమనిషి దుర్గాపురం ఊరి జమీందారు భుజం గరావు (సి.యస్.ఆర్. ఆంజనే యులు)తో సంబంధం కుదుర్చుకొని వస్తాడు. తనని మరచిపొమ్మని దేవదాసు అదివరకే పంపిన ఉత్తరంతో పార్వతి ఆ వివాహానికి ఒప్పుకొంటుంది. పార్వతిని మరచిపోలేని దేవదాసు తిరిగి ఊరి బాట పడతాడు. కానీ అప్పటికే పార్వతి పెళ్ళి వేరొకరితో నిశ్చయం అయిపో యినదని తెలుసుకొని బాధను తట్టుకోలేకపోతాడు. అదే సమయంలో అతని స్నేహితుడు భగవాన్ (శివరాం పేకేటి) మందు అలవాటు చేస్తాడు. ఆతరువాత దేవదాసు తాగుడుకి బానిసౌతాడు. ఊరికి వచ్చిన దేవాదాసుని పార్వతి కలిసి తనతో పాటే తన ఊరు రమ్మంటుంది. పోయేలోపు ఒకసారి వస్తానని వాగ్దానం చేస్తాడు దేవదాసు.ఇక ఈలోపు దేవదాసుకు ఓ వేశ్య పరిచయం అవుతుంది. దేవదాసును ప్రేమిస్తుంది. కాని అతను ఈ జీవితంలో మరొసారి ప్రేమ పెళ్ళి కి చోటు లేదు అంటాడు. ఆమెను స్నేహితురాలిగా అభిమానిస్తాడు. దేవదాసు అంకితభావానికి చలించిపోయిన ఆమె.. తన వృత్తిని వదిలి దేవదాసుకు సేవ చేస్తుంటుంది. ఇక మితి మీరిన తాగుడు వలన కాలం గడిచే కొద్దీ దేవదాసు ఆరోగ్యం పాడవుతుంది. చనిపోయేలోపు పార్వతిని చూడాలన్నకో రికను చివరి కోరికను దేవదాసు తీర్చుకోగలడా? దేవదాసును చూస్తే సావిత్రి పరిస్థితి ఏంటి? ఈ ఈమధ్యలో ఎలాంటి ఆంటకాలు వస్తాయి అనేది పూర్తి సినిమా.

## దేవదాసు రివ్యూ

భగ్నప్రేమికుల కథలు తెలుగులో పనిచేయవని చాలామంది ఈసినిమా టీమ్ ను భయపెట్టారు. దీంతో మొదటి షెడ్యూల్ షూటింగ్ అవ్వగానే సినిమా ఆపేశారు. మధ్యలో మరో సినిమా చేశారు. ఆ తర్వాత నిర్మాత డీఎల్ నారాయణ పట్టుబట్టి దేవదాసును పట్టాలపైకి తీసుకొచ్చారు. అంతా తప్పుకున్నా సరే తనే సోలోగా నిర్మాతగా మారి దేవదాసు నిర్మించారు. అంతే కాదు శరత్ రాసిన నవలను అంత కంటే అద్భుతంగా తెరపై చూపించడం ఈసినిమాకే సాధ్యం అయ్యింది. ఒక్కొక్క పాత్ర ఆణిముత్యంలా మెరిసింది. ఒక హృదయం పగిలిపోతే మళ్లీ అతకదు అనే నిజాన్ని, ఎంతో అద్భుతంగా చూపించగలిగారు. ప్రేమ కు ఎంత పవర్ ఉంటుంది, దానికి ఎంత గౌరవం ఉంటుంతో ఈసినిమా ద్వారా తెలిపే ప్రయత్నం చేశారు. పార్వతి పెళ్లి చేసుకున్న తరువాత దేవదాసుకుని వరించడానికి ఎంతో మంది అమ్మాయిలు రెడీగా ఉంటారు. కాని అతను ఈ జీవితానికి పార్వతి తప్ప మరొకరికి చోటు లేదు, ఈ జీవితం ఇంతే అని ఆ ప్రేమకు గౌరవం ఇచ్చాడు. 18 ఏళ్ళ వయస్సులో ముసలివాడిని పెళ్లాడిన సావిత్రి కూడా తన జీవితం తాను చూసుకోలేదు... భర్త, అతని పిల్లలు, కుటుంబం కోసమే తన లైఫ్ ను త్యాగం చేసింది. దేవదాసు ప్రేమలో నిజాయితిని చూసి ఒక వేశ్య చలించిపోయిం దంటే, ఆ ప్రేమలో ఎంత నిజాయితీ ఉంది. ఇలాంటి అంశాలను ఆకాలానికి తగ్గట్టుగా స్క్రీన్ ప్లేన్ రాసుకున్నారు దర్శకుడు. ఈ కథకు ఏఎన్నార్, సావిత్రి నటన, మిగిలిన వారి సపోర్ట్ అద్భుతం అని చెప్పాలి. అంతే కాదు ఈసినిమాలో మరో విశేషం చెప్పుకోవాలి ఈ సినిమాలో ఎక్కడా దేవదాసు–పార్వతి



ప్రేమిస్తున్నాననే విషయాన్ని చెప్పుకోరు. కథ అలా సాగిపోతుందంతే.

## నటీనటుల విషయానికి వస్తే..

ఈసినిమాలో అందరు సీనియర్లే నటించారు. ఎవరిని వేలు పెట్టి చూపించడానికి లేదు. ప్రతీ ఒక్కరు అద్భుతమనే చెప్పాలి. మరీ ముఖ్యంగా ఈసినిమా కోసం ఏఎన్నార్ చేసిన సాహసాల గురించి చెప్పుకోవాలి. అప్పటికి తాగడం అలవాటు లేని అక్కినేని నాగేశ్వరావు తాగుబోతు పాత్రకోసం రాత్రి నిద్రపోకుండా తన ఆరోగ్యాన్ని పనంగా పెట్టి మరీ ఈ పాత్రలో నటించారు. సరిగ్గా నిద్రలేక, తిండి కూడా తినకపోవడంతో.. దేవదాసు పాత్రకోసం కావల్సిన లుక్ ను నేచురల్ గానే ఆయన సాధించాడు. సినిమాలో పాత్ర కోసం ఆయన అంత సాహసం చేశాడు కాబట్టే ఆసినిమా అంత అద్భుతంగా వచ్చింది. ఇక పార్వతి పాత్రలో సావిత్రి గురించి ప్రత్యేకంగా చెప్పుకోవలసిన అవసరం లేదు. ఈ పాత్ర కోసం జమున, షావుకారు జానకీలను అనుకున్నారట. కాని సావిత్రిని తీసుకోవడంవల్లే ఆ పాత్రకు ఆమె అలా నిలిచిపోయిందని చెప్పవచ్చు. ఈ పాత్ర చేసే సమయానికి సావిత్రి వయస్సు కేవలం 18 సంవత్సరాలు మాత్రమే. అయినా సరే ఆమె నటనలో ఎంత పరిప క్వత కనిపించిందంటే.. సీనియర్లు కూడా అంతలా నటించలేరేమో అన్నట్టుగా చేసి చూపించింది సావిత్రి. ఇక జమీందారు నారాయణ రావు గా యస్.వీ. రంగారావు, సావిత్రిని పెళ్లి చేసుకున్న మరో జమీందారు భుజంగరావు గాసి.యస్.ఆర్. ఆంజనేయులు, ఏఎన్నార్ స్నేహితుడు భగవాన్ గా శివరాం పేకేటి, వేశ్య పాత్రలో లలిత ఇలా

3వ పేజీలో...

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం సెప్టెంబర్ 19 2025




2వపేజీ తరువాయి...

అంతా సీనియర్ తారలు ఈసినిమాలో వారి పాత్రలకు ప్రాణం పోశారు. అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నారు. ఈసినిమా తెలుగులో మాత్రమే కాదు తమిళ నాట కూడా సంచలనం సృష్టించింది.

## పాత్ర కోసం సాహసం చేసిన అక్కినేని నాగేశ్వరావు

దేవదాసు సినిమాకు చాలా ఇబ్బందులు ఎదురయ్యాయి. ఓవైపు సినిమా షూటింగ్ అవుతుంటే, మరోవైపు విమర్శలు వచ్చాయి. తాగుబోతు పాత్ర ఎవరు చూస్తారు అని అన్నారు. అప్పటి వరకూ ప్రేమ సినిమాలు చేసిన నాగేశ్వరరావును దేవదాసుగా చూడలేమంటూ చాలా విమర్శలు, సెటైర్లు వచ్చాయి. దాంతో ఈ పాత్రను అక్కినేని నాగేశ్వరావు ఛాలెంజ్ గా తీసుకున్నారు. దేవదాసు ను ఓన్ చేసుకోవడం కోసం దానిపై రీసెర్చ్ చేశారు. బెంగాలి నవలను తెలుగులో అనువదించిన చక్రపాణి వద్దకెళ్లి దేవదాసు పాత్రలో లోతు తెలుసుకున్నారు. తాగుబోతు లుక్స్ లో, నీరసించిన కళ్లతో కనిపించడం కోసం రాత్రివేళల్లో షూటింగ్స్ చేశారు. ఇక క్లైమాక్స్ కోసమైతే 2 పూటలు భోజనం మానేశారు ఏఎన్నార్. అలా నిజంగానే నీరసించిపోయి నటించారు. సినిమా తరువాత ఆయన కోలుకోవడానికి 2 వారాల పైనే పట్టింది. దేవదాసు పాత్రలో ఏఎన్నార్ ను చూసిన ఆడియన్స్ అక్కినేని నిజంగా తాగారని అనుకునేవారు. నిజానికి ఆ టైమ్ కు అక్కినేనికి మద్యం అలవాటు లేదు. ఆయన దేవదాసు పాత్రలో ఎంతలా లీనమయ్యారంటే.. సినిమా రిలీజ్ తర్వాత అతిగా తాగొద్దంటూ ఏఎన్నార్ కు వేలకొలదీ ఉత్తరాలొచ్చాయి. దేవదాసు పాత్ర కోసం ఏఎన్నార్ కష్టం ఫలించింది అనడానికి ఇంతకంటే పెద్ద ఉదాహరణ అవసరం లేదు.

## టెక్నికల్ టీమ్ అద్భుతం

ఇక ఈ సినిమాను వేదాంతం రాఘవయ్య డైరెక్ట్ చేసిన తీరు ప్రత్యేకంగా చెప్పుకోవాలి. బెంగాలీ నవలను తెలుగులో రాయించి. దానికి మన తెలుగు ఫ్లేవర్ ను ఆడ్ చేసి, అద్భుతమైన స్క్రీన్ ప్లేను రాసుకున్నారు రాఘవయ్య. సున్నితమైన అంశాన్ని తీసుకుంటున్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉండాలో ఆయనకు తెలుసు. ఈ సినిమా ఆడదు అని ఎంతో మంది భయపెట్టినా కూడా తన పని తాను సిన్సియర్ గా చేసుకుంటూ వెళ్లిపోయారు వేదాంతం. ఇక భగ్నప్రేమికుల కథలు తెలుగులో పనిచేయవని చాలామంది భయపెట్టారు. దీంతో మొదటి షెడ్యూల్ అవ్వగానే సినిమా ఆపేశారు. మధ్యలో మరో సినిమా చేశారు. ఆ తర్వాత నిర్మాత డీఎల్ నారాయణ పట్టుబట్టి దేవదాసును పట్టాలపైకి తీసుకొచ్చారు. అంతా తప్పుకున్నా సరే తనే సోలోగా నిర్మాతగా మారి దేవదాసు నిర్మించారు. నిర్మాణం వ్యయం విషయంలో కూడా ఏమాత్రం తగ్గలేదు టీమ్.

## దేవదాసు పాటలు ఎవర్ గ్రీన్


దేవదాసు సినిమా అంటే ముందుగా గుర్తుకు వచ్చేవి పాటలే. ఈసినిమా పాటలు ఎంతలా ప్రభావం చూపాయంటే.. అప్పటి జనాలు ఈపాటలకు ఉర్రూతలూగిపోయారు. ప్రేమ విఫలం అయితే చాలు దేవదాసు పాటలు పెట్టుకుని బోరుమని ఏడ్చినవారు ఉన్నారు. ఈ సినిమా గురించి, పాటల గురించి ఏకంగా ఇళయరాజాలాంటి సీనియర్ మ్యూజిక్ డైరెక్టర్ కూడా ఓ సందర్భంలో చెప్పిన తీరు ఆశ్చర్యానికి గురి చేస్తుంది. అయితే దేవదాసు షూటింగ్ లో ఓ ప్రాబ్లమ్ వచ్చింది. షూటింగ్ లోనే మరో ఘోరం కూడా జరిగింది. సంగీత దర్శకుడు సీఆర్ సుబ్బురామన్ మరణించారు. దీంతో దేవదాసులో మిగిలిన 2 పాటల్ని ఆయన శిష్యుడు ఎమ్మెస్ విశ్వనాథన్ కంపోజ్ చేసి పెట్టారు. ఆ పాటలే అందం చూడవయా.. జగమే మాయ. ఈ పాటలు ఎంత పెద్ద హిట్టయ్యాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. జగమే మాయ పాటకోసమైతే ఘంటసాల రెండు మూడు నెలలు కష్టపడాల్సి వచ్చింది. ఎమ్మెస్ విశ్వనాథన్ చేసిన ట్యూన్, ఆయన పనితనం చూసి ఘంటసాల పొంగిపోయారు. పాటలు ఇప్పటికీ జనాలు మర్చిపోలేక పోతున్నారంటే, ఆనాడు వారు పడ్డ కష్టమే కారణం.



## ఒక దేవదాసు 10 సినిమాలు

1953 జూన్ 26న విడుదలైన దేవదాసుకు ఫస్ట్ డే ఫ్లాప్ టాక్ వచ్చింది. సినిమా బాలేదు అన్నారు. టీమ్ లో భయం పట్టుకుంది. ఇక వారం తిరిగే సరికి దేవదాసు సంచలనంగా మారింది. నెగెటివ్ కాస్తా పాజిటివ్ టాక్ గా మారి, అఖండ విజయాన్నందుకుంది. ఇక ఈ సినిమాను చూసి దేశంలో అన్ని భాషల్లో దేవదాసు సినిమాలు తియ్యడం స్టార్ట్ చేశారు. కాని ఈసినిమాను డామినేట్ చేసే విధంగా ఎవరు దేవదాసును తీయ్యలేకపోయారు. 1928 నుంచి ఇప్పటివరకూ బెంగాలి, హిందీ, తెలుగు, తమిళ భాషల్లో దాదాపు 12 సార్లు 'దేవదాసు' కథ తెరకెక్కింది. వీటన్నింటిలో తెలుగు 'దేవదాసు' నంబర్ వన్ గా నిలిచింది. దానికి కారణం అక్కినేని నటన.

1937లో హిందీలో పి.సి.బారువా దేవదాసు చిత్రాన్ని నిర్మించారు. కె.ఎల్.సైగల్, జమున హీరోహీరోయిన్లు గా నటించార. ఇక తమిళంలో అదే ఏడాది దేవదాసు ను ప్రయత్నించారు. సి.వి.రావు దేవదాసుగా నటించారు. కాని పెద్దగా ప్రభావం చూపించలేదు. 1955లో మళ్లీ హిందీలో దిలీప్ కుమార్, వైజయంతిమాల జంటగా దేవదాసు వచ్చింది. ఆతరువాత హిందీలోనే షారుక్ ఖాన్, ఐశ్వర్యారాయ్, మాధురీ దీక్షిత్‌లతో 2002లో మొడ్రన్ దేవదాసును తెరకెక్కించారు. ఈసినిమా పర్వాలేదు అనిపించింది. ఇక మొత్తంగా అన్ని భాషల్లో 10 సార్లు దేవదాసును తీశారు. ఇక తెలుగులో కూడా సూపర్ స్టార్ కృష్ణ 1974లో దేవదాసు సినిమాను ప్రయత్నం చేశారు. ఈ సినిమా విడుదలై 50రోజులు ఆడితే, అదే సమయంలో రీరిలీజ్ అయిన ఏఎన్నార్ దేవదాసు 200 రోజులు ఆడింది.








## ముగింపు

దేవదాసు అంటే ఇప్పటికీ ఒక పోస్టర్ గుర్తుకు వస్తుంది. మాసిపోయిన గడ్డం, భుజంపై శాలువా, ఒక చేతిలో సిగరెట్టు, మరో చేతిలో మందు గ్లాసు, పక్కన కుక్క. ఈ పోస్టర్ జనాలలో ముద్రపడిపోయింది. దేవదాసు అంటే తాగుబోతులకు ఆదర్శం అన్న విమర్శలు వచ్చినా.. ఆ దేవదాసులా ప్రేమించే మనసు ఇప్పటి వారిలో ఎవరికి ఉంది.? దేవదాసు ఆకారం కాదు, అతని బాధను మనసులోకి తీసుకోగలిగేవారు ఎవరున్నారు. దేవదాసు పాత్రలో ఆ పెయిన్ అప్పటి ఆడియన్స్ అర్థం చేసుకున్నారు కాబట్టి, ఈసినిమా చరిత్ర సృష్టించింది. రిలీజ్ అయ్యి 72 ఏళ్ళు దాటినా ఇప్పటికీ ఎవర్ గ్రీన్ సినిమాగా నిలిచిపోయింది. అందుకే ఒక్క సారి యూట్యూబ్ లోకి వెళ్లి మనస్ఫూర్తిగా దేవదాసు సినిమాను చూడండి. అద్భుతం మీ కళ్ల ముందు ఆవిష్కృతం అవుతుంది.




నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం సెప్టెంబర్ 19 2025



# ఓటీటీలోకి 3 రోజుల్లో 35 సినిమాలు

## చూసేందుకు 19 చాలా స్పెషల్- తెలుగులో 8 మాత్రమే

ఓటీటీలోకి మూడు రోజుల్లో ఏకంగా 35 సినిమాలు స్ట్రీమింగ్‌కు వచ్చేశాయి. వాటిలో చూసేందుకు చాలా స్పెషల్‌గా 19 సినిమాలు ఉంటే అందులోనూ తెలుగు భాషలో ఇంట్రెస్టింగ్‌గా 8 మూవీస్ ఓటీటీ రిలీజ్ అయ్యాయి. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, జీ ఓటీటీ స్ట్రీమింగ్ సినిమాలు ఏంటో ఇక్కడ లుక్కేద్దాం.

ఓటీటీలోకి మూడు రోజుల్లో ఏకంగా 35 సినిమాలు డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చాయి. మరి ఆ సినిమాలు ఏంటీ, వాటి ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ ఏంటో ఇక్కడ తెలుసుకుందాం.

### అమెజాన్ ప్రైమ్ ఓటీటీ

హెల్లువా బాస్ సీజన్ 1 అండ్ 2 (ఇంగ్లీష్ యానిమేషన్ సైన్స్ ఫిక్షన్ హారర్ డ్రామా వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 10

ది గర్ల్‌ఫ్రెండ్ (ఇంగ్లీష్ రొమాంటిక్ సైకలాజికల్ థ్రిల్లర్ వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 10

వెన్ ఫాల్ ఈజ్ కమింగ్ (ఫ్రెంచ్ డార్క్ కామెడీ థ్రిల్లర్ సినిమా)- సెప్టెంబర్ 10

పరదా (తెలుగు సోషల్ డ్రామా చిత్రం)- సెప్టెంబర్ 12

దూ యూ వాన్నా పార్టనర్ (హిందీ కామెడీ డ్రామా వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 12

జెన్మ నట్చతిరమ్ (తమిళ్ హారర్ థ్రిల్లర్ సినిమా)- సెప్టెంబర్ 12

ఎవ్రీ మినిట్ కౌంట్స్ సీజన్ 2 (మెక్సికన్ హిస్టారికల్ ఫిక్షన్ డ్రామా వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 12

ల్యారీ ద కేబుల్ గాయ్ (ఇంగ్లీష్ కామెడీ మూవీ)- సెప్టెంబర్ 12

జెన్ వీ సీజన్ 2 (ఇంగ్లీష్ సైన్స్ ఫిక్షన్ కామెడీ అడ్వెంచర్ డ్రామా వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 12

### నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ

అకా చార్లీ షీన్ (ఇంగ్లీష్ డాక్యుమెంటరీ చిత్రం)- సెప్టెంబర్ 10

ది డెడ్ గర్ల్స్ (ఇంగ్లీష్ క్రైమ్ థ్రిల్లర్ డ్రామా వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 10

లవ్ ఈజ్ బ్లైండ్: బ్రెజిల్ సీజన్ 5 (ఇంగ్లీష్ రొమాంటిక్ రియాలిటీ షో)- సెప్టెంబర్ 10

లవ్ ఈజ్ బ్లైండ్: ఫ్రాన్స్ (ఇంగ్లీష్ రియాలిటీ టీవీ షో)- సెప్టెంబర్ 10

కాంట్రబిడ అకాడమీ (ఫిలిప్పినో కామెడీ డ్రామా ఫిల్మ్)- సెప్టెంబర్ 11

బ్యూటీ ఇన్ బ్లాక్ సీజన్ 2 (తెలుగు డబ్బింగ్ ఇంగ్లీష్ సస్పెన్స్ థ్రిల్లర్ డ్రామా వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 11

వూల్ఫ్ కింగ్ సీజన్ 2 (ఇంగ్లీష్ యానిమేషన్ ఫాంటసీ అడ్వెంచర్ థ్రిల్లర్ వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 11

డైరీ ఆఫ్ ఏ డిచ్‌డ్ గర్ల్ (స్వీడిష్ రొమాంటిక్ థ్రిల్లర్ డ్రామా వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 11

టైలర్ పెర్రీస్ బ్యూటి ఇన్ బ్లాక్ సీజన్ 2 (ఇంగ్లీష్ ఎల్‌జీబీటీక్యూ రియాలిటీ షో)- సెప్టెంబర్ 11

సయారా (హిందీ మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా సినిమా)- సెప్ట్?టంబరు 12 (రూమర్ డేట్)

మేల్‌డిక్షన్స్ (ఇంగ్లీష్ పొలిటికల్ క్రైమ్ థ్రిల్లర్ డ్రామా చిత్రం)- సెప్టెంబర్ 12

రాటు రాటు క్వీన్స్: ది సిరీస్ (ఇంగ్లీష్ కామెడీ డ్రామా వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 12

యూ అండ్ ఎవ్రీథింగ్ ఎల్స్ (కొరియన్ రొమాంటిక్ డ్రామా వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 12

ది రాంగ్ పారిస్ (తెలుగు డబ్బింగ్ ఇంగ్లీష్ రొమాంటిక్ కామెడీ సినిమా)- సెప్టెంబర్ 12

బ్యూటీ అండ్ ది బెస్టర్ (ఇంగ్లీష్ డాక్యుమెంటరీ వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 12

### జియో హాట్‌స్టార్ ఓటీటీ

టెంపెస్ట్ (కొరియన్ పొలిటికల్ థ్రిల్లర్ డ్రామా చిత్రం)- సెప్టెంబర్ 10

రాంబో ఇన్ లవ్ (తెలుగు రొమాంటిక్ కామెడీ డ్రామా వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 12

### సన్ నెక్ట్స్ ఓటీటీ

మీషా (మలయాళ సస్పెన్స్ యాక్షన్ సర్వైవల్ డ్రామా సినిమా)- సెప్టెంబర్ 12

బకాసుర రెస్టారెంట్ (తెలుగు హారర్ కామెడీ మూవీ)- సెప్టెంబర్ 12

### లయన్స్ గేట్ ప్లే ఓటీటీ

డిటెక్టివ్ ఉజ్వలన్ (తెలుగు డబ్బింగ్ మలయాళం మిస్టరీ థ్రిల్లర్ కామెడీ సినిమా)- సెప్టెంబర్ 12

ది రిట్యూవల్ (తెలుగు డబ్బింగ్ ఇంగ్లీష్ హారర్ మిస్టరీ థ్రిల్లర్ మూవీ)- సెప్టెంబర్ 12

లాయియే జే యారియన్ (పంజాబీ రొమాంటిక్ కామెడీ డ్రామా చిత్రం)- చౌపల్ ఓటీటీ- సెప్టెంబర్ 11

తెట్ట (మలయాళం అడ్వెంచర్ థ్రిల్లర్ డ్రామా సినిమా)- మనోరమ మ్యాక్స్ ఓటీటీ- సెప్టెంబర్ 11

భూత్తెరికి (బెంగాలీ హారర్ కామెడీ వెబ్ సిరీస్)- హొయ్‌చోయ్ ఓటీటీ- సెప్టెంబర్ 12

వేంబు (తమిళ సోషల్ విలేజ్ డ్రామా సినిమా)- ఆహా తమిళ్ ఓటీటీ- సెప్టెంబర్ 12

### ఓటీటీలోకి 35 సినిమాలు

ఇలా గత మూడు రోజుల్లో (సెప్టెంబర్ 10, 11, 12) ఏకంగా 35 సినిమాలు ఓటీటీ స్ట్రీమింగ్‌కు వచ్చేశాయి. వాటిలో కూలీ, పరదా, దూ యూ వాన్నా పార్టనర్, సయారా, డిటెక్టివ్ ఉజ్వలన్, రాంబో ఇన్ లవ్, మీషా, బకాసుర రెస్టారెంట్, వేంబు, భూత్తెరికి, ది రిట్యూవల్, జెన్మ నట్చతిరమ్ సినిమాలు స్పెషల్‌గా ఉన్నాయి.

### ఇంట్రెస్టింగ్ అండ్ స్పెషల్

వీటితోపాటు ది రాంగ్ పారిస్, బ్యూటీ ఇన్ బ్లాక్ సీజన్ 2, ది గర్ల్‌ఫ్రెండ్, జెన్ వీ సీజన్ 2, ది డెడ్ గర్ల్స్, తెట్ట, మేల్‌డిక్షన్స్‌తో కలిపి మొత్తంగా 19 సినిమాలు చూసేందుకు చాలా స్పెషల్‌గా ఉన్నాయి. వీటిలోనూ తెలుగులో ఇంట్రెస్టింగ్‌గా 8 సినిమాలు ఓటీటీ రిలీజ్ అయ్యాయి.

### కొత్తగా!

ప్రతివారం ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు కొత్త ఎంటర్‌టైన్‌మెంట్‌తో ప్రేక్షకుల్ని అలరిస్తున్నాయి. థ్రిల్, కామెడీ, యాక్షన్ ఇలా విభిన్నమైన జానర్లలో ఆకట్టుకునేందుకు ఈ వారాంతం కూడా కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లు వచ్చేశాయి.

### ఫీలింగ్స్ సృష్టిస్తారు..అదృశ్యమవుతారా అమ్మాయిలు!

ప్రేమికుల మధ్య చిలిపి సరదాలు, చిన్న గొడవలు సహజం. కానీ వీటివల్లే విడిపోయే పరిస్థితికి చేరుకుంటాయి ఎన్నో యువ జంటలు. ఇలాంటి వాళ్ల కోసమే ఆర్‌జే మయూర్ ఒక పాపులర్ రేడియో షోతో వాళ్ల లవ్ స్టోరీస్ వింటూ.. సలహాలు ఇస్తుంటాడు. ఎప్పటికైనా తన జీవితంలోకి కూడా ఓ అమ్మాయి వస్తుందనే ఆశతో ఉంటాడు మయూర్. అదే సమయంలో ఖుషీ అనే అమ్మాయితో ప్రేమలో పడతాడు. కానీ ఖుషీ ఒక్కసారిగా మయూర్‌కి కనిపించకుండా వెళ్లిపోతుంది. ఇలాంటి ఓ కథతో తెరకెక్కిన కన్నడ సినిమా 'మాతోండ హెలువే'. "అమ్మాయిలు అబ్బాయిలలో ఫీలింగ్స్ సృష్టిస్తారు. ఎప్పటికీ నీతోనే ఉంటానని వాగ్దానం చేస్తారు. ఆ తర్వాత ఏ ఆధారాలు లేకుండా అదృశ్యమవుతారు" లాంటి సంభాషణలతో ఆకట్టుకుంటోంది చిత్రం. కథానాయకుడు మయూర్ కడి స్వీయ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం శుక్రవారం నుంచి సన్‌నెక్ట్స్ వేదికగా వీక్షకులకు అందుబాటులోకి రానుంది.

### బాలీవుడ్ చీకటి కోణాలు

బాలీవుడ్ అగ్ర నటుడు షారుక్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ దర్శకుడిగా మారి రూపొందించిన తొలి సిరీస్ 'ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్'. హిందీ చిత్ర పరిశ్రమలోని వినోదాల వెనుక ఉన్న విభిన్న కోణాలు, రహస్యాలే కథాంశంగా తెరకెక్కిందీ సిరీస్. ఇది ప్రధానంగా బాలీవుడ్ చిత్ర పరిశ్రమలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకోవాలని కలలు కనే ఓ వ్యక్తి జీవితం చుట్టూ తిరుగుతుంది. లక్ష్య, సహేర్, బాబీ దేవోల్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ సిరీస్‌లో షారుక్, సల్మాన్ ఖాన్, రణ్‌వీర్ సింగ్ సహా పలువురు బాలీవుడ్ తారలు, ప్రముఖ దర్శకుడు రాజమౌళి అతిథి పాత్రలలో కనిపించనున్నారు. ఈ సిరీస్ నెట్‌ఫ్లిక్స్ వేదికగా గురువారం నుంచి స్ట్రీమింగ్ కానుంది.

### పోలీసుగా తిరిగిన దొంగ కథ

పోలీసు అధికారులు దొంగల్ని పట్టుకోవడానికి ఎన్నో ఎత్తుగడలు వేస్తుంటారు. అలానే రాజా అనే ఏసీపీ అధికారి మురళీ అనే వ్యక్తిని స్టేషన్‌లోని కేసులను పరిష్కరించడానికి నియమించుకుంటాడు. మురళీ తనదైన శైలిలో పనిచేస్తూ నిందితులను సులభంగా పట్టుకునేందుకు పోలీసులకు సహాయం చేస్తుంటాడు. కానీ చట్టబద్ధం కాకుండా చేస్తున్న ఈ ఉద్యోగం గురించి అధికారులకు తెలిస్తే మురళీ జీవితం ఏమైందనేదే ఈ సిరీస్ కథాంశం. జయశీలన్, మిర్చి సెంథిల్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సిరీస్ జియో హాట్‌స్టార్ వేదికగా శుక్రవారం నుంచి ప్రసారం కానుంది. పోలీసుగా ఉంటూనే దొంగగా దొరికిపోయిన మురళీ కథేంటో తెలియాలంటే 'పోలీస్ పోలీస్' సిరీస్‌ను మీరూ చూసేయండి.

### ఈ వీకెండ్ స్పెషల్

ఈ వీకెండ్ ఏం చూడాలా అని ఆలోచిస్తున్నారా? ఈ 4 ఓటీటీల్లోకి వచ్చిన టాప్ 10 మూవీస్, వెబ్ సిరీస్ ను మిస్ కాకుండా చూడండి. వీటిలో ఒకే ఓటీటీ ప్లాట్‌ఫామ్ లో ఏకంగా ఆరు సినిమాలు, ఒక వెబ్ సిరీస్ ఉండటం విశేషం. ఓటీటీల్లోకి ప్రతి వారంలాగే ఈ వారం కూడా ఎన్నో ఇంట్రెస్టింగ్ సినిమాలు, వెబ్ సిరీస్ వచ్చేశాయి. అయితే ఈ వీకెండ్ వీటిలో మిస్ కాకుండా చూడాల్సినవి ఏవో ఇక్కడ తెలుసుకోండి. ప్రైమ్ వీడియో, నెట్‌ఫ్లిక్స్, జియోహాట్‌స్టార్, ఆహా తమిళంలాంటి ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ లో వీటిని చూడొచ్చు.

### అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీ

గత వారంలాగే ఈవారం కూడా అమెజాన్ ప్రైమ్ వీడియో మాంచి దూకుడు మీద ఉంది. ఎందుకంటే ఈ ఓటీటీలో ఈ వారం కూడా చాలా సినిమాలు, వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కు వచ్చాయి. వీటిలో కచ్చితంగా చూడాల్సిన సినిమాల్లో కూలీ కూడా ఉంది. రజనీకాంత్ నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర రూ.500 కోట్లకుపైగా వసూలు చేసిన విషయం తెలిసిందే. ఈ సినిమా తెలుగులోనూ అందుబాటులోకి వచ్చింది.

ఇక ఇది కాకుండా అనుపమ పరమేశ్వరన్ నటించిన పరదా కూడా శుక్రవారమే (సెప్టెంబర్ 12) స్ట్రీమింగ్ కు వచ్చింది. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా సైలెంట్ గా ఈ సినిమా డిజిటల్ ప్రీమియర్ అయింది. మరో తెలుగు హారర్ కామెడీ మూవీ బకాసుర రెస్టారెంట్ కూడా ఇదే ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. ప్రవీణ్, హర్షలాంటి వాళ్లు నటించిన ఈ సినిమాను కూడా ఈ వీకెండ్ వాచ్ లిస్టులో చేర్చుకోండి.

ఇవే కాకుండా తమిళ హారర్ థ్రిల్లర్ మూవీ జన్మ నచ్చతిరమ్, మలయాళం సర్వైవల్ థ్రిల్లర్ మీషా, కన్నడ ఎమోషనల్ డ్రామా అన్నా కూడా ప్రైమ్ వీడియోలోనే స్ట్రీమింగ్ అవుతున్నాయి. అటు తమన్నా నటించిన దూ యూ వానా పార్ట్‌నర్ వెబ్ సిరీస్ కూడా ప్రైమ్ వీడియోలోకి వచ్చింది. ఇందులో ఆమె బీర్ కంపెనీ మొదలుపెట్టాలనుకునే అమ్మాయి పాత్రలో నటించింది. ఇలా ఒక్క ప్రైమ్ వీడియోలోనే మొత్తంగా ఆరు సినిమాలు, ఒక వెబ్ సిరీస్ ఉండటం విశేషం. మిగతా ఓటీటీల్లో ఇలా..

మిగిలిన ఓటీటీల్లోని సినిమాలు, వెబ్ సిరీస్ విషయానికి వస్తే.. మరో ప్రముఖ ఓటీటీ నెట్‌ఫ్లిక్స్ లోకి బాలీవుడ్ బ్లాక్‌బస్టర్ సయ్యారా స్ట్రీమింగ్ కు వచ్చింది. బాక్సాఫీస్ దగ్గర రూ.500 కోట్లకుపైగా వసూలు చేసి ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన హిందీ సినిమాల్లో రెండో స్థానంలో నిలిచింది.

జియోహాట్‌స్టార్ విషయానికి వస్తే కన్నడ బ్లాక్‌బస్టర్ హారర్ కామెడీ మూవీ సు ఫ్రమ్ సో ఈ వారమే స్ట్రీమింగ్ కు వచ్చింది. రాజ్ బి శెట్టి నిర్మించి, నటించిన ఈ సినిమా థియేటర్లలో మంచి హిట్ సొంతం చేసుకోగా.. ఓటీటీలో మాత్రం మిక్స్‌డ్ రివ్యూలు సొంతం చేసుకుంది.

ఇదే జియోహాట్‌స్టార్ లోకి తెలుగు రొమాంటిక్ కామెడీ వెబ్ సిరీస్ రాంబో ఇన్ లవ్ వచ్చింది. రాంబాబు అనే కార్పొరేట్ యువకుడు, అతని మాజీ లవర్ చుట్టూ తిరిగే స్టోరీ ఇది.

ఆహా తమిళం ఓటీటీలో వెంబు అనే తమిళ రూరల్ డ్రామా స్ట్రీమింగ్ అవుతోంది. ఈ మూవీతోపాటు మలయాళం సినిమా మీషా తమిళ వెర్షన్ కూడా ఇందులోనే అందుబాటులో ఉంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం సెప్టెంబర్ 19 2025





తప్పులేదు.. మాస్క్ మెన్‌ని సపోర్ట్ చేసినందుకు రీతూ చౌదరికి గట్టిగా బుద్ధి వచ్చేట్టు చేశాడు. రెడ్ ఫ్లేవర్, ఆడంగి అంటూ హౌస్‌లో ఉన్న వాళ్ల గురించి నీఛంగా మాట్లాడిన వీడియోలను ప్లే చేసి మరీ చూపించినా కూడా.. రీతూ చౌదరి అతనికే సపోర్ట్ చేసింది. హౌస్‌లో ఉన్న వాళ్లు, ఆడియన్స్, హోస్ట్ నాగార్జున అంతా మాస్క్‌మెన్‌ని తప్పుపట్టినా కూడా.. రీతూ చౌదరి మాత్రం మాస్క్ మెన్ హరీష్‌కే సపోర్ట్ చేసింది. అదే ఇప్పుడు ఆమె చెప్పుతీసుకుని తనని తాను కొట్టుకునేట్టు చేసింది.

ఓర్నాయనో.. ఇదెక్కడి బిగ్ బాస్ ఆట.. వీళ్లెక్కడి కంటెస్టెంట్స్‌రా బాబూ.. అని ప్రతి సీజన్‌లోనూ వినిపించే మాటే ఇదీ. కానీ ఈ సీజన్‌లో ఉన్న కంటెస్టెంట్స్ అయితే వరస్ట్‌కే వరస్ట్.. అనేట్టుగా ఉన్నారు. ఆటని చెత్త చేయడంలో ఒకర్నిమించి మరొకరు అనేట్టుగా ఉన్నారు. పాపం ఆ సుమన్ శెట్టి.. క్రూర మృగాల మధ్య సాదు జంతువులు బలైపోయాడు. ఈ రెండోవారం నామినేషన్స్ జరుగుతున్న తీరు చూస్తే.. టైటిల్ ఫేవరేట్స్‌గా బిగ్ బాస్ హౌస్‌లోకి అడుగుపెట్టిన సామాన్యులు జుట్టు పట్టుకుని టీవీల్లో నుంచి బయటకు లాక్కుని వచ్చేయాలనేంతగా చిరాకు దొబ్బిస్తున్నారు.

ప్రియ, శ్రీజ, హరీష్, మనీష్, పవన్, కళ్యాణ్.. ఇలా ఒకర్నిమించి మొరొకరు.. అంతా రొట్ట బ్యాచ్ అనేట్టుగా దిగజారి ప్రవర్తిస్తున్నారు. ఈ రెండోవారం నామినేషన్స్‌లో అయితే మాస్క్ మెస్ హరీష్.. పూర్తిగా తన మాస్క్ తొలగించుకుని సైకో చేష్టలతో పిచ్చెక్కిస్తున్నాడు.

దారుణం ఏంటంటే.. హౌస్ మొత్తం హరీష్‌ని అసహ్యించుకుని వీకెండ్ ఎపిసోడ్‌లో ఒక్కరు కూడా మద్దతు ఇవ్వలేదు. కానీ రీతూ చౌదరి ఒక్కరే అతని ఉద్దేశాన్ని అర్థం చేసుకుని అండగా నిలిచింది. అలాంటి రీతూ చౌదరిని ఇతనికి ఎందుకు సపోర్ట్ చేశానా? అని చెప్పుతీసుకుని తనని తాను కొట్టుకునేట్టు చేశాడు హరీష్. అతని మాటలకు రీతూ.. గుక్కపెట్టి ఏడుస్తుంటే.. ఉమెన్ కార్డ్ వాడుతుంది.. సింపథీ కార్డ్ ప్లే చేస్తుంది అంటూ ఆమెని మరింత ఏడిపించాడు.

మాస్క్ మెన్ హరీష్ గత మూడు రోజులుగా ఏమీ తినకుండా అలకపాన్పు ఎక్కడంతో.. అతని బాగోగులు చూసుకోమని రాము రోథోడ్‌కి బాధ్యతలు అప్పగించారు బిగ్ బాస్. అయితే హరీష్‌కి షాకిచ్చిన రాము రాథోడ్.. 'హౌస్‌లో ఉన్న వాళ్లంతా మాస్క్ పెట్టుకుని తిరుగుతున్నారు.. ఇలాంటి వాళ్ల మధ్య నేను ఉండలేను అంటూ జడ్జ్ చేసేస్తున్నారు అంటూ నామినేషన్‌లో పెట్టాడు రాము.




నేను వెళ్లిపోతాను అని అంటున్నారంటే.. గివ్ అప్ ఇచ్చే పర్సనాలిటీ అని అర్థం అయిపోతుంది అంటూ రీతూ చౌదరి నామినేషన్ పాయింట్ లేవనెత్తింది. 'అది గివ్‌అప్ కాదు.. బయట కొంతమందిని కాపాడుకోవాలి నేను.. చరిత్ర హీనుడని చెప్పి నాపై ముద్ర వేశారు కదా' అంటూ తిరగబడ్డాడు హరీష్. నీకు నచ్చినట్టు నేను ఉండనూ అని రీతూపై అరవడంతో.. 'నాకు నచ్చినట్టు ఉండమని నేను అనలేదు' అంటూ అంతే గట్టిగా సమాధానం చెప్పింది రీతూ. దీంతో ఇద్దరి మధ్య హీట్ డిస్కషన్ నడిచింది. ఈ ఇంట్లో గొడవలు రావడానికి కారణం నువ్వే అంటూ రీతూని వేలెత్తిచూపించాడు హరీష్. దాంతో రీతూ చౌదరి.. 'వామ్మో సూపర్ యాక్టింగ్ చేస్తున్నారు గా' అని దండంపెట్టేసింది.

ఆ తరువాత ఏమన్నారో ఏమో కానీ.. భోరున ఏడ్చేసింది రీతూ. మీకు మీరు గొడవలు పెట్టుకుని.. నా వల్లే అని అంటున్నారంటే తీసుకోవడానికి నేను రెడీగా లేను. నేను ఎవరైనా తింటే నాకు ఒక ముద్దు పెట్టండి అని అడిగానేమో కానీ.. నేను ఏరోజూ నాకు మీ ఫుడ్ తినాలని అనుకోలేదు' అంటూ కన్నీళ్లు పెట్టుకుంది. ఆ కన్నీళ్లకు హౌస్‌లో వాళ్లంతా కరిగిపోయినట్టే కనిపించారు కానీ.. మన మాస్క్ మెన్ హరీష్ మాత్రం.. 'సింపతీ కార్డ్.. ఉమెన్ కార్డ్ ప్లే చేయొద్దు' అని అన్నాడు. దానికి కౌంటర్ ఇచ్చిన రీతూ.. 'మీరు అన్నం తినకుండా ఉంటున్నది ఆ సింపతీ కోసమేనా' అని ఏడుస్తూనే గాలి తీసేసింది.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం సెప్టెంబర్ 19 2025




అందాల ముద్దుగుమ్మ ప్రగ్యాజైస్వాల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు తన నటనతో ఎంతో మందిని ఆకట్టుకుంది. ఇక ప్రస్తుతం సినిమాలతో ఆడియన్స్‌ను పలకరించనప్పటికీ నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన క్యూట్ క్యూట్ ఫొటోస్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. 'మిర్చిలాంటి కుర్రాడు' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్. ఈ అమ్మడు మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు సంపాదించుకుంది. దీంతో ఈ మూవీ తర్వాత ఈ చిన్నదానికి వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. దీని తర్వాత ఈ చిన్నది వరుణ్ తేజ సరసన 'కంచె' మూవీలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. దీంతో ఈ అమ్మడుకు వరసగా ఆఫర్స్ రావడంతో స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకుంటుందని అందరూ ఊహించారు. కానీ ఈ బ్యూటీ లైఫ్ ఒక్కసారిగా టర్న్ అయ్యిందనే చెప్పాలి. 'కంచె' తర్వాత ప్రగ్యాజైస్వాల్‌కు ఓం నమో వెంకటేశాయ, గుంటూరోడు, నక్షత్రం, జయజానకీ నాయక, ఆచారి అమెరికా యాత్ర, సైరా వంటి చాలా సినిమాల్లో నటించింది. కానీ ఈ సినిమాలు ఏవీ ఈ అమ్మడుకు మంచి ఫేమ్ తీసుకురాలేకపోయాయి. కానీ తర్వాత నందమూరి బాలకృష్ణ సరసన అఖండ సినిమాలో నటించి మొదటిసారి బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ మూవీతో మంచి ఫేమ్ సంపాదించుకున్న ఈ చిన్నది తర్వాత డాకు మహారాజ్ మూవీలో నటించి మరో బ్లాక్ బస్టర్ హిట్ అందకుంది. కానీ ఈ బ్యూటీకి ఆశించిన స్థాయిలో అవకాశాలు మాత్రం రావడం లేదు. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా వైట్ కలర్ బికిని టైప్ డ్రెస్ అందిరిని ఆశ్చర్యపరిచేలా ఉంది ఈ డ్రెస్. ఇక ఈ  స్టిల్స్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది.




# బర్త్‌డే స్పెషల్

ఒక్క సినిమా ఒకే ఒక్క సినిమాతో కుర్రకారు కలల రాకుమారిగా మారిపోయింది ఈ బ్యూటీ. ఒకే ఒక్క సినిమా ఓవర్ నైట్ నేషనల్ క్రష్‌గా మార్చేసింది. ఈ అమ్మడు మరెవరో కాదు అందాల కృతిశెట్టి. ఈ బ్యూటీ పుట్టిన రోజు సందర్భంగా ఓ రేంజ్‌లో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి...కృతిశెట్టికి ఓ రేంజ్ సూపర్ క్రేజ్.. బర్త్ డే స్పెషల్ ఫొటోస్. టాలీవుడ్‌లో ఉన్న మోస్ట్ ప్రామిసింగ్ యాక్టర్లలో ఒకడు శర్వానంద్. ఉప్పెన ఫేం కృతిశెట్టి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించి ప్రేక్షకుల గుండెల్లో నిలిచిన విషయం తెలిసిందే. నేడు కృతిశెట్టి పుట్టినరోజు. ఈ సందర్భంగా బర్త్ డే విషెస్ చెబుతూ... ఈ సినిమా హిట్ తరువాత అమ్మడికి తిరుగు లేదు అనుకున్నారు అందరూ కానీ... తాను ఒకటి తలిస్తే విధి మరొకటి తలిచింది అన్నట్లు ఆ తరువాత ఒకటి రెండు సినిమాల్లో నటించినప్పటికి ఆశించిన స్థాయిలో హిట్లు కొట్టలేకపోయింది. రామ్‌తో 'విజిల్' సినిమాలో ఇంకా మరో కొన్ని చిత్రాల్లో నటించినప్పటికీ ఈ భామకి అవకాశాలు మాత్రం సన్నగిల్లాయి అనే చెప్పాలి. మరి కనీసం ఈ పుట్టినరోజు నుంచి అయినా సరే అ అమ్మడికి మంచి అవకాశాలు రావాలని ఆశిద్దాం.



రాశి సింగ్.. సోషల్ మీడియాలో తెగ సందడి చేస్తుంది. నిత్యం లేటేస్ట్ ఫోటోషూట్స్ షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటున్న ఈ వయ్యారి.. ఇప్పుడు తాజాగా షేర్ చేసిన ఫోటోస్ నెటిజన్లను ఫిదా చేస్తున్నాయి. ఈ బ్యూటీకి ఇన్‌స్టాలో ఓ రేంజ్ ఫాలోయింగ్ ఉంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది. ఓ వైపు గ్లామరస్ ఫోటోలను పంచుకుంటూనే.. మరో వైపు ట్రెడిషనల్ లుక్ లోనూ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను కవ్విస్తుంది. రాశి సింగ్.. సినిమాల్లో కాస్త పద్దతిగా కనిపించినా.. అటు ఇన్‌స్టాలో మాత్రం గ్లామర్ ఫోజులతో రచ్చ చేస్తుంది. అయినా ఈ బ్యూటీకి టాలీవుడ్ ఇండస్ట్రీలో మాత్రం అవకాశాలు రావడం లేదు. సుహాస్ నటించిన 'ప్రసన్న వదనం' సినిమాతో మెప్పించింది. ఈ మూవీతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన ఈ బ్యూటీకి అవకాశాలు మాత్రం రావడం లేదు. అంతకు ముందు అరడజను చిత్రాల్లో నటించినప్పటికీ సరైన క్రేజ్ మాత్రం రావడం లేదు. సోషల్ మీడియాలో మాత్రం తన అందంతో కుర్రకారును విపరీతంగా కవ్విస్తుంది ఈ హాట్ బ్యూటీ.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న సినిమా 'మిరాయ్'. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై భారీ విజయాన్ని అందుకున్న ఈ సినిమాకు అడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది. ప్రస్తుతం ఈ సినిమాలో నటించిన హీరోయిన్ రితికా నాయక్ గురించి తెలుసుకోవడానికి నెటిజన్స్ ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. ప్రస్తుతం తేజ సజ్జా నటించిన 'మిరాయ్' చిత్రానికి థియేటర్లలో మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇందులో మంచు మనోజ్, శ్రియా కీలకపాత్రలు పోషించారు. అలాగే కథానాయికగా రితికా నాయక్ అదరగొట్టింది. అందం, అభినయంతో కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ. 27 అక్టోబర్ 1997న ఢిల్లీలోని ఒక మధ్యతరగతి ఒడియా కుటుంబంలో జన్మించింది ఈ అమ్మడు. ఢిల్లీ పోలీస్ పబ్లిక్ స్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించి, ఆపై మాస్టర్స్ కోసం ఢిల్లీ విశ్వవిద్యాలయంలో చేరింది. 2019లో, రితిక ఢిల్లీ టైమ్స్ ఫ్రెష్ ఫేస్ సీజన్ 12 గెలుచుకుంది. ఆ తర్వాత మోడలింగ్ ప్రపంచంలోకి అడుగుపెట్టింది. 2022లో విశ్వక్ సేన్ నటించిన 'అశోకవనంలో అర్జున కళ్యాణం' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది. 2023లో 'హాయ్ నాన్న' చిత్రంలో నాని కూతురి పాత్రలో కనిపించింది. ఇటీవల విడుదలైన తెలుగు ఫాంటసీ చిత్రం 'మిరాయ్'లో కథానాయికగా కనిపించింది. ఇందులో విభ పాత్రలో అందం, అభినయంతో కట్టిపడేసింది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం సెప్టెంబర్ 19 2025


ఒకప్పుడు స్టార్ హీరోయిన్ గా రాణించిన అందాల భామ రకుల్ ప్రీత్ సింగ్. ఈ అమ్మడి గురించి తెలుగు ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.. తన అందంతో, నటనతో తెలుగు ప్రజలను కట్టిపడేసింది ఈ చిన్నది. 18 ఏళ్ల వయసులో కాలేజీలో చదువుతున్నప్పుడే మోడలింగ్‌లో కెరీర్ ప్రారంభించి 2009లో కన్నడ చిత్రం 'గిల్లి'తో తన హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించింది. ఆ తరువాత 2011 'కెరటం'లో సిద్ధార్థ్ రాజ్‌కుమార్ సరసన నటించింది, ఇది తెలుగు, తమిళ భాషలలో విడుదలైంది. ఆ తరువాత తెలుగులో 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్' సినిమాతో భారీ పాపులారిటీ అందుకున్న రకుల్ ప్రీత్ సింగ్. ఆ తర్వాత చాలామంది స్టార్ హీరోల సరసన నటించి మెప్పించింది.తాజాగా అందాలు ఆరబోస్తూ గ్లామర్‌తో యూత్ మనసు దోచేస్తుంది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





మిల్క్ బ్యూటీ తమన్నా భాటియా తెలుగు ఆడియెన్స్‌కు ఎంతగానో దగ్గరైంది. నార్త్‌కు చెందిన ఈ ముద్దుగుమ్మ సౌత్ లోనే మంచి గుర్తింపు దక్కించుకుంది. దక్షిణాది ఆడియెన్స్‌తోనే కెరీర్‌ను నిలబెట్టుకుంది. టాలీవుడ్, కోలీవుడ్‌లో స్టార్ హీరోల సరసన నటించి మెప్పించింది. తన డ్యాన్స్ స్కిల్స్, బ్యూటీఫుల్ లుక్‌తో సౌత్ ఆడియెన్స్‌ను కట్టిపడేసింది. విభిన్నమైన పాత్రలు పోషించి ఆకట్టుకుంది. ఫిల్మ్ ఇండస్ట్రీలో పలు అవార్డులను కూడా అందుకొని ప్రశంసలు పొందింది. సినిమాల ద్వారా వెండితెరపై అలరిస్తూనే సోషల్ మీడియాలోనూ తన గురించిన అప్‌డేట్స్‌ను అభిమానులతో ఎప్పటికప్పుడూ పంచుకుంటూ ఆకట్టుకుంటోంది. మరీ ముఖ్యంగా మిల్క్ బ్యూటీ తన బ్యూటీఫుల్ లుక్స్‌తో మెరుస్తూ ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. స్టన్నింగ్ అవుట్ ఫిట్లలో దర్శనమిస్తూ కుర్ర హృదయాలను కొల్లగొడుతోంది. రోజురోజుకు అందాన్ని పెంచేస్తూ చూపు తిప్పుకోకుండా చేస్తోంది. ఇక తాజాగా తమన్నా పంచుకున్న కొన్ని ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. తాజాగా ఈ ముద్దుగుమ్మ బ్యూటీఫుల్ ఫొటోలను అభిమానులతో పంచుకుంది. ఒక్కో ఫొటోను చూస్తే తమన్నా పాలరాతి బొమ్మలాగే కనిపిస్తోంది. ఆమె అందానికి నిండు జాబిలమ్మే చిన్నబోయేలా ఉందంటే అతిశయోక్తి కాదు. తాజాగా అభిమానులతో షేర్ చేసుకున్న ఫొటోలను క్షణాల్లో లైక్స్, కామెంట్లతో నెట్టింట వైరల్ చేశారు. తమన్నా లేటెస్ట్‌గా షేర్ చేసిన ఫొటోస్ ఇవే.. అవార్డ్ వేడుక కోసం ఇలా ముస్తాబైంది. మనీష్ మల్హోత్రా డిజైన్ చేసిన పవర్ కార్సెట్ ఫ్రాక్‌లో తమన్నా మెరిసిపోతోంది. డీప్ నెక్ డ్రెస్ లో ఫ్యాన్స్ ని మెస్మరైజ్ చేస్తోంది తమన్నా. జీ సినీ అవార్డ్స్ కోసం తమన్నా రెడీ అయింది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం సెప్టెంబర్ 19 2025




ప్రజ్ఞా నంగ్రా స్వస్థలం హరియాణాలోని అంబాల. మోడల్‌గా కెరీర్‌ను ప్రారంభించింది. 2022లో జీవా హీరోగా తమిళ చిత్రం 'వరలారు ముక్కియం'తో సినీ ఇండస్ట్రీకి పరిచయమైంది. ఆ తర్వాత తమిళంలోనే ఎన్4, మలయాళంలో నథికళిల్ సుందరి మూవీల్లో నటించింది. ఆ తర్వాత తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. ఇటీవల 'లగ్గం' మూవీలో అలరించింది. అమెజాన్ ప్రైమ్, అహా ఓటీటీలో ఈ చిత్రం స్ట్రీమింగ్ అవుతున్నది. ప్రస్తుతం ఈ భామ హాట్ ఫొటో షూట్ సోషల్‌మీడియా అంతా హాట్ టాపిక్‌గా మారింది. నేరేడు రంగు డ్రెస్‌లో మిల.. మిలా మెరిసిపోతుంది ఈ భామ ఇక ఇంతటి అందమైన భామకి సినిమాల్లో ఆఫర్లు ఎందుకు రావడం లేదని మరోపక్క ఫ్యాన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





'మనసుకు నచ్చింది' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన నార్త్ బ్యూటీ అమైరా దస్తూర్. ఇండస్ట్రీలో అడుగు పెట్టి దశాబ్ద కాలం దాటినా ఆశించిన స్థాయిలో గుర్తింపు దక్కించుకోలేక పోయింది. అయితే సోషల్ మీడియాలో ఈ అమ్మడు షేర్ చేస్తున్న అందమైన ఫోటోల కారణంగా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. బాలీవుడ్‌లో 2013లో సినీ కెరీర్‌ను ప్రారంభించిన ఈ అమ్మడు ఆ తర్వాత టాలీవుడ్లో మనసుకు నచ్చింది, రాజుగాడు సినిమాల్లో నటించింది. ఆ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచాయి. దాంతో టాలీవుడ్‌లో పెద్దగా ఆఫర్లు సొంతం చేసుకోలేక పోయింది. కానీ హిందీలో మాత్రం ఈ అమ్మడు వరుసగా సినిమాలు చేసే అవకాశాలు దక్కించుకుంది. ఇసాక్ సినిమాతో బాలీవుడ్‌లో పరిచయం అయిన అమైరా దస్తూర్ ఆ తర్వాత మిస్టర్ ఎక్స్ సినిమాలో నటించింది. కాలకండి, రాజ్మా చావల్, జడ్జిమెంటల్ హై క్యా, ప్రస్థానం, కోయి జానేనా సినిమాల్లో హీరోయిన్‌గానే కాకుండా కొన్ని సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగానూ నటించింది. పలు సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకున్న ఈమెకు మాత్రం గుర్తింపు రాలేదు. బాలీవుడ్ ఫిల్మ్ మేకర్స్ ఈ అమ్మడిని లైట్ తీసుకున్నారు. ఎన్నో సినిమాల్లో తన అందంతో అలరించిన అమైరా సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందాల ఆరబోత చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. ఈ స్థాయి అందం కేవలం ఈ అమ్మడికే సాధ్యం అంటూ కొందరు కామెంట్స్ చేస్తూ ఉంటే, వావ్ ఈమె అందానికి ఫిదా అయ్యాం అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. గతంలో ఎన్నో సార్లు ఆకట్టుకునే అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేసిన అమైరా దస్తూర్ ఈసారి మరింత విభిన్నంగా ఉందంటూ నెటిజన్స్ ఈ ఫోటోలను తెగ లైక్ చేసి కామెంట్ చేస్తున్నారు. వైట్ డ్రెస్‌లో ఇంతటి అందంగా ఉన్న అమైరా దస్తూర్‌ను ఎందుకు ఫిల్మ్ మేకర్స్ పట్టించుకోవడం లేదు... ఈమె అందంకు, ప్రతిభకు తగ్గట్లుగా ఎందుకు ఆఫర్లు రావడం లేదు అంటూ కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం సెప్టెంబర్ 19 2025




ఉయ్యాల జంపాల సినిమాతో హీరోయిన్‌గా మారింది అవిగా గోర్. మొదట్లో కాస్త పద్ధతి రోల్స్ చేస్తూ సాంప్రదాయంగా కనిపించిన అవికా.. ఇప్పుడు గ్లామర్ ఒలకబోయకపోతే సినిమా ఛాన్స్‌లు రావని గ్రహించి.. గ్లామర్ కట్టలు తెచ్చేసింది. లిప్ లాక్స్, ఇంటిమేటేడ్ సీన్లు కూడా చేసేస్తుంది. ఇందులో మేయిన్ రోల్ చేసిన ఆనంది గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. అసలు ఆ ఏజ్‌లో అంత చక్కగా ఎలా నటిస్తుంది అనికోని వారుండరంటే అతిశయోక్తి కాదు. అలా చైల్డ్ ఆర్టిస్టుగా ఉన్నప్పుడే విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది ఆనంది. చిన్నారి పెళ్లికూతురు సీరియల్ చేసే టైమ్‌లోనే మార్నింగ్ వాక్, పాఠశాల, తేజ్ వంటి హిందీ సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా చేసింది. 2013లో వచ్చిన 'ఉయ్యాల జంపాల' సినిమాతో లీడ్ రోల్ అవతారమెత్తింది. సరిగ్గా దశాబ్ధం కిందట వచ్చిన ఉయ్యాల జంపాల సినిమాతో హీరోయిన్‌గా మారింది. విరించి వర్మ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రాజ్ తరణ్ హీరోగా నటించాడు. నాగార్జున నిర్మించిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్టయింది. విలేజ్ డ్రామా కాన్సెప్ట్‌తో మంచి కుటుంబ కథగా ప్రేక్షకులను మెప్పించింది. తొలి సినిమాతోనే సైమా బెస్ట్ ఫీమేల్ డెబ్యూట్ అవార్డును అందుకుంది.




కేవలం 24 సంవత్సరాల వయసులో, తెలుగు అమ్మాయి చన్నగిరి నందిని విజయవాడలో దృఢ నిశ్చయంతో ఉన్న యువతి నుండి హైదరాబాద్‌లో ప్రసిద్ధ మోడల్, నటి మరియు పరోపకారిగా తనకంటూ ఒక బలీయమైన మార్గాన్ని ఏర్పరచుకుంది. కంప్యూటర్స్‌లో బి.కామ్‌తో, ఆమె అంచనాలను ధిక్కరించింది, సవాళ్లను అధిగమించింది మరియు ఆకర్షణీయమైనంత ప్రభావవంతమైన కెరీర్‌ను నిర్మించింది.

నందిని ప్రయాణం ఫ్యాషన్ ప్రపంచం పట్ల స్పష్టమైన మక్కువతో ప్రారంభమైంది, ఆమె తల్లిదండ్రులు మొదట్లో నిరుత్సాహపరిచిన మార్గం. కానీ తనపై అచంచలమైన నమ్మకం మరియు “నేను నా గమ్యాన్ని చేరుకునే వరకు ఎప్పుడూ వెనక్కి తిరిగి చూడను” అనే మంత్రంతో నడిచే ఆమె తన కలలను అనుసరించాలని ఎంచుకుంది. ఆమె అచంచలమైన పట్టుదల ఫలించింది, పరిశ్రమలో ఆమె స్థానాన్ని పదిలం చేసుకున్న ఆకట్టుకునే బిరుదుల శ్రేణికి దారితీసింది. ఇటీవలే, నందిని మిస్ యూనివర్స్ ఇంటర్నేషనల్ 2025 కిరీటాన్ని గెలుచుకుంది.

YIFW మరియు Ys ఇంటర్నేషనల్ ఫ్యాషన్ వీక్ నిర్వహించిన మిస్ యూనివర్స్ ఇంటర్నేష నల్ 2025 గోవాలో ఆగస్టు 29 నుండి 31 వరకు జరిగింది. 20 దేశాల నుండి పోటీదా రులు పాల్గొన్నారు, 60 మంది సెమీ-ఫైనల్స్‌కు చేరుకోగా, 40 మంది ఆగస్టు 31న జరిగిన గ్రాండ్ ఫినాలేకు ఎంపికయ్యారు. ప్రతిష్టాత్మకమైన 3 రోజుల ఈవెంట్‌లో మూడు పోటీ రౌండ్లు ఉన్నాయి: ఇంటర్నేషనల్ రౌండ్, స్విమ్‌వేర్ రౌండ్ మరియు బిజినెస్ రౌండ్. భారతదేశాన్ని గర్వంగా ప్రాతినిధ్యం వహిస్తూ, నందిని విజేతగా నిలిచింది.

ఆమె ట్రోఫీ కేసులో మిస్ వరల్డ్ ఇంటర్నేషనల్ ఇండియా 2024, మిస్ ఇంటర్నేషనల్ ఫ్యాషన్ ఐకాన్ ఆఫ్ ఇండియా 2023 మరియు మిస్ హైదరాబాద్ 2022 వంటి విజయాలు ఉన్నాయి. ఆమె మిస్ సౌత్ ఇండియా 2022లో 1వ రన్నరప్ టైటిల్‌ను కూడా సంపాదించింది మరియు ఆమె బహుముఖ ప్రతిభను ప్రదర్శించే “బెస్ట్ వాక్” మరియు “బెస్ట్ స్టైల్ ఐకాన్”తో సహా అనేక ఉపశీర్షికలను సేకరించింది.



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురు చూస్తున్న చిత్రం 'ఓజీ'. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. ఓజాస్ గంభీరగా పవన్ కళ్యాణ్ శక్తివంతమైన పాత్రలో కనిపించ నున్న ఈ చిత్రంలో ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయి కగా నటిస్తున్నారు. సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానున్న 'ఓజీ' చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. త్వరలో ట్రైలర్ విడు దల కానుంది. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాల్లో జోరు పెంచింది. ఈ నేప థ్యంలో తాజాగా కథానాయిక ప్రియాంక అరుళ్ మోహన్ పాత్రికేయులతో ముచ్చటించి చిత్రానికి సంబంధించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

**పవన్ కళ్యాణ్ గారితో ఓజీ ప్రయాణం గురించి చెప్పండి?**

ఓజీతో దాదాపు రెండున్నరేళ్ల ప్రయాణం నాది. ఈ ప్రయాణాన్ని ఎప్పటికీ మరిచిపోలేను. పవన్ కళ్యాణ్ గారితో కలిసి నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఓజీ సినిమాలో కణ్మని పాత్ర చేయడం మరింత అదృష్టంగా భావిస్తున్నాను. ఇప్పటిదాకా నేను చేసిన పాత్రల్లో కణ్మని నాకు చాలా ఇష్టమైన పాత్ర. ఈ పాత్రకి నా మనసులో ఎప్పటికీ ప్రత్యేక స్థానముంటుంది. పవన్ కళ్యాణ్ గారితో పని చేయడం అనేది ప్రతిరోజూ అదృష్టమే. ఆయన నుంచి ఎన్నో నేర్చుకున్నాను. పవన్ కళ్యాణ్ గారు జెంటిల్ మేన్. అందరినీ సమానంగా చూస్తారు. ఆన్ స్క్రీన్ లో మరియు ఆఫ్ స్క్రీన్ లో ఆయన రియల్ హీరో.

**ఈ ప్రాజెక్ట్ లోకి మీరు ఎలా వచ్చారు?**

మూవీ అనౌన్స్ మెంట్ అయిన తర్వాత డైరెక్టర్ గారు నాకు ఈ కథ వినిపించారు. కథ నాకు చాలా నచ్చింది. వెంటనే ఈ సినిమా చేయడానికి అంగీకరించాను. నేను పోషించిన కణ్మని పాత్ర చాలా నచ్చింది. పైగా, పవన్ కళ్యాణ్ గారి సినిమా. సుజీత్‌గారు డైరెక్టర్, డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాణం. ఇంతకంటే ఏం కావాలి ఈ సినిమా ఒప్పుకోవడానికి.

**కణ్మని పాత్ర ఎలా ఉండబోతుంది?**

ఇది 1980-90లలో జరిగే కథ. పాత్రను మలిచిన తీరు కానీ, ఆహార్యం కానీ అప్పటికి తగ్గట్టుగానే ఉంటుంది. కణ్మని ఒక ఇన్నోసెంట్ స్వీట్ గర్ల్. గంభీర పాత్రతో గాఢ మైన ప్రేమలో ఉంటుంది. గంభీర జీవితాన్ని మలుపు తిప్పే పాత్ర కణ్మని.

**సువ్వి సువ్వి పాటకు ఈ స్థాయి స్పందన వస్తుందని ముందే ఊహించారా?**

తమన్ గారితో మొదటిసారి పని చేశాను. ప్రతి పాటకి వైవిధ్యమైన సంగీతం అందించారు. ఇందులో ఆయన స్వరపరి చిన మొదటి పాట 'సువ్వి సువ్వి'నే. ఈ పాటను అందరికీ వినిపించాలని ఎంతగానో ఎదురుచూశాను. విడుదల తర్వాత అందరికీ సాంగ్ నచ్చడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది.

**పవన్ కళ్యాణ్ క్రేజ్ గురించి మీకు ముందే తెలుసా..?**

పవన్ కళ్యాణ్ క్రేజ్ అనేది అవధులు లేనిది. నేను బెంగళూరులో ఉన్నప్పుడే ఆయన క్రేజ్ గురించి తెలుసు. అయితే ఆయనతో కలిసి నటిస్తున్నప్పుడు తెలిసిందే ఏంటంటే.. నేను ఊహించిన దానికంటే ఇంకా ఎక్కువ క్రేజ్ ఉంది. ఎంత క్రేజ్ ఉన్నా కూడా.. పవన్ ఒదిగే ఉంటారు. డౌన్ టు ఎర్త్ పర్సన్. చాలా సింపుల్‌గా ఉంటారు.

**సెట్‌లో పవన్ కళ్యాణ్ గారు ఏం మాట్లాడేవారు?**

ఎక్కువగా పుస్తకాల గురించి మాట్లాడతారు. ఆయన చది విన కథలు, నవలల గురించి చెప్తారు. చరిత్ర గురించి మాట్లాడతారు. అప్పుడప్పుడు సినిమాలు, రాజకీయాల గురించి కూడా మాట్లాడుతుంటారు. ముఖ్యంగా ప్రజల గురించి ఎక్కువ మాట్లాడతారు.

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# చిత్ర
శుక్రవారం సెప్టెంబర్ 19 2025


విశాఖపట్నం: ప్రముఖ హెల్త్ కేర్ సంస్థ 'కలర్స్ హెల్త్ కేర్' (Kolors Healthcare) సంస్థ విశాఖపట్నంలో తన నూతన బ్రాంచ్‌ను ప్రారంభించింది. రామ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన 'కలర్స్ హెల్త్ కేర్ 2ను హీరోయిన్ సంయుక్త మీనన్ ఆవిష్కరించారు. ఆధునిక సాంకేతికతతో రూపొందించిన సౌకర్యాలను ఆమె పరిశీలించి, నిర్వాహకుల ప్రయత్నాలను అభినందించారు. ఈ సందర్భంగా సంయుక్త మీనన్ మాట్లాడుతూ "ఆకర్షణీయ నగరం విశాఖపట్నంలోని ప్రజలకు అందం, ఆరోగ్యం అందించేందుకు 'కలర్స్ హెల్త్ కేర్ 2.O'ను పరిచయం చేయడం గర్వకారణంగా ఉంది.

నేను కెరీర్ స్టార్ట్ చేసినప్పుడు వెయిట్ లాస్‌కు ఇప్పుడున్నంత టెక్నాలజీ లేదు. హెల్తీ బాడీ అంటే సరైన మజిల్స్ ఉండాలని ఇప్పుడు తెలుస్తుంది. ఇటీవల ట్రెక్కింగ్ కోసం మేఘాలయా వెళ్లాను. ఆ జర్నీ నేను చాలా ఎంజాయ్ చేశాను. బ్రీతింగ్ సమస్య కూడా లేదు. కానీ అక్కడ కొంత మందిలో సరిగ్గా బ్రీతింగ్ లేదు, ఆరోగ్యం సహకరించలేదు. ప్రపంచంలోని పలు ప్రదేశాలను చూడాలి, ప్రకృతిని ఎంజాయ్ చేయాలంటే హెల్త్‌ను మెంటాయిన్ చేయాలి. ప్రతి ఒక్కరూ ఫిట్‌గా ఉండాలలి అసరమైన ట్రీట్‌మెంట్ తీసుకోవాలి. నాణ్యమైన సేవలను ఆధునిక టెక్నాలజీతో అందిస్తున్న కలర్స్ హెల్త్ కేర్‌కు అభినందనలు. దేశ వ్యాప్తంగా విస్తరిస్తున్న కలర్స్ హెల్త్ కేర్.. ఇప్పుడు విశాఖ ప్రజల చెంతకు రావడం ఆనందంగా ఉంది" అని అన్నారు.

'కలర్స్ హెల్త్ కేర్' ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట శివాజీ కూన మాట్లాడుతూ "2004లో ప్రారంభమైన కలర్స్ హెల్త్ కేర్ ఇప్పటివరకు వేలాది మంది కస్టమర్లను సంతృప్తి పరిచింది. ఆధునిక టెక్నాలజీని నిరంతరం జోడిస్తూ సేవలను మరింత బలోపేతం చేస్తున్నాం. మెడికల్ కండీషన్, ఇంజెక్షన్స్, హెల్త్ పౌడర్ వంటివి అందించే సేవలతో కలర్స్ హెల్త్ కేర్ 2.Oగా అప్‌డేట్ అయింది. దేశవ్యాప్తంగా విస్తరణలో భాగంగా విశాఖపట్నంలో బ్రాంచ్‌ను ప్రారంభించాము. " అని తెలిపారు.

ఆపరేషన్స్ డైరెక్టర్ కృష్ణరాజ్ మాట్లాడుతూ "21 ఏళ్లుగా కస్టమర్ల విశ్వాసం, సంతృప్తి మాకు మరింతా కాన్ఫిడెన్స్ పెంచింది. వారి అభిలాష మేరకు విశాఖలో ఈ కొత్త బ్రాంచ్‌ను ఏర్పాటు చేశాం. యుఎస్-ఎఫ్డీఏ ఆమోదం పొందిన టెక్నాలజీతో అధిక బరువు, హెయిర్, స్కిన్ సమస్యలకు అంతర్జాతీయ ప్రమాణాల చికిత్సలను అందిస్తున్నాం" అని వివరించారు.

మేనేజింగ్ డైరెక్టర్ డా. విజయ్ కృష్ణ మాట్లాడుతూ..."కలర్స్ హెల్త్ కేర్ సేవలను విశాఖ పట్నానికి విస్తరించగలగడం ఆనందంగా ఉంది. ఈ బ్రాంచ్‌ను ఆవిష్కరించిన సంయుక్త మీనన్‌కు ధన్యవాదాలు. ఆరోగ్యంగా, అందంగా ఉండాలన్న ప్రతి ఒక్కరి కోరికకు మద్దతుగా కలర్స్ హెల్త్ కేర్ ఎల్లప్పుడూ నిలుస్తుంది" అని అన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం సెప్టెంబర్ 19 2025




కుబేరతో బ్లాక్ బస్టర్ సక్సెస్‌ని అందుకున్న నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్ స్టార్ ధనుష్ 'ఇడ్లీ కొట్టు' సినిమాతో అలరించబోతున్నారు. ధనుష్ హీరో, డైరెక్టర్ గా చేస్తున్న ఈ చిత్రాన్ని డాన్ పిక్చర్స్, వండర్‌బార్ ఫిల్మ్ బ్యానర్స్ పై ఆకాష్ బాస్కరన్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. డైరెక్టర్‌గా ధనుష్‌కి ఇది నాలుగో మూవీ. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ కొత్తగుందే సాంగ్ రిలీజ్ చేశారు. జి.వి. ప్రకాష్ కుమార్ ఈ సాంగ్‌ని ఫీల్ గుడ్ మెలోడీ గా కంపోజ్ చేశారు. సింగర్స్ కృష్ణ తేజస్వి, శ్వేతా మోహన్ వోకల్స్ సాంగ్‌కి మరింత మెలోడీ వైబ్‌ని తీసుకొచ్చాయి. సామ్రాట్ నాయుడు ఆకట్టుకునే లిరిక్స్ అందించారు సాంగ్‌లో ధనుష్, నిత్యా మీనన్ కెమిస్ట్రీ చాల బ్యూటీఫుల్ గా వుంది. వినగానే కనెక్ట్ అయ్యే ఈ సాంగ్ మ్యూజిక్ చార్ట్స్ లో టాప్ ట్రెండింగ్‌లో వుంది. శ్రీ వేదక్షర మూవీస్ బ్యానర్ ద్వారా నిర్మాత రామారావు చింతపల్లి తెలుగులో ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.

ఈ చిత్రంలో అరుణ్ విజయ్, షాలిని పాండే, సత్యరాజ్, రాజ్‌కిరణ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.



నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం సెప్టెంబర్ 19 2025









నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర

